RNI-TELTEL/2017/72695

16 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :162

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## త్వరలో కొత్త పీఆర్సీ ప్రకటిస్తాం

### గోల్కొండ కోటలో జాతీయ జెండా ఎగురవేసిన సీఎం కేసీఆర్

- స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం : కేసీఆర్
- సంపద పెంచాం.. ప్రజలకు పంచాం: సీఎం కేసీఆర్
- తక్కువ కాలంలోనే తెలంగాణను ప్రగతి పథంలోకి తెచ్చినట్టు ప్రకటన
- అహింసా మార్గంలో రాష్ట్రాన్ని సాధించుకున్నామన్న సీఎం

స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం నడించిందన్నారు సీఎం కేసీఆర్. అహింసమార్గంలోనే స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పారు. గోల్కొండ కోటలో జాతీయ జెండాను అవిష్కరించారు కేసీఆర్. అనంతరం మాట్లాడిన కేసీఆర్.. గత పాలకుల

వివరాలు 2లో..





## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

- మధ్యతరగతి సొంతింటి కల తీరేలా త్వరలో కొత్త పథకం.. ఎర్రకోట వేదికగా మోదీ ప్రకటన
- వచ్చే ఐదేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తామని ప్రకటన
- ఇందుకోసం అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపులను తరిమి కొట్టాలని పిలుపు
- మధ్యతరగతి ప్రజల సామర్థ్యాలు పెరిగినట్టు వెల్లడి
- ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగం
- మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారమయ్యేందుకు ఓ కొత్త పథకం తీసుకొస్తామని వెల్లడి
- లక్షల రూపాయల మేర లాభం చేకూరుతుందని ప్రకటన
- పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్న మోదీ

వివరాలు 2లో..

ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం చేసిన సుదీర్ఘ ప్రసంగంలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు అనే మూడు శత్రువులను భారత్ ఎదుర్కొంటోందం టూ.. వాటిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అప్పుడు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందన్నారు. భారత్ కు స్వాతంత్ర్యం వచ్చిన వందేళ్లకు సరిగ్గా 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని ప్రకటించారు.



## ఆంధ్రా పాలకుల హయాంలో కన్నీళ్లు.. తెలంగాణ వచ్చాక కళకళలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఆంధ్రా పాలకుల హయాంలో కన్నీళ్ళు పెట్టిన తెలంగాణ పల్లెలు నేడు కళకళలాడుతున్నాయని ఆర్థిక శాఖామంత్రి హరీష్ రావు అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా.. సిద్దిపేట డిగ్రీ కాలేజీలో జాతీయ జండాను హరీష్ రావు ఆవిష్కరించారు. సమైక్య రాష్ట్రంలో ఆనాటి పాలకులు తెలంగాణ వ్యవసాయాన్ని చిన్న చూపు చూశారని మండిపడ్డారు. రైతు బాధలను అవహేళన చేశారని అన్నారు. వ్యవసాయం దండగ అంటూ చిత్రీకరించారని గుర్తు చేశారు. ఆంధ్రా పాలకుల హయాంలో కన్నీళ్ళు పెట్టిన తెలంగాణ పల్లెలు%ూ%నేడు కళకళలాడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అడుగు పెట్టగానే సగం రోగం నయమయ్యేలా అద్భుతాలను సాకారం చేసుకున్నామని అన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులను మైమరిపించేలా సర్కారు ఆస్పత్రులను తీర్చిదిద్దికున్నామని తెలిపారు.

వివరాలు 2లో..



## ఎవరి బెదిరింపులకు భయపడేది లేదు

- ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన విధానం ఉందన్న టీపీసీసీ చీఫ్
- ఎస్సీ వర్గీకరణ ఎవరి పేటెంట్ కాదని వ్యాఖ్య
- దామాషా పద్ధతి ప్రకారం వర్గీకరణ ఎలా చేయాలో తెలుసునన్న రేవంత్
- ఎన్నికల కోసమే కేసీఆర్ రైతు రుణమాఫీ అని ఆరోపణ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎన్నికల కోసమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రైతు రుణమాఫీ చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ నాలుగేళ్లలో రైతులపై పడ్డ వడ్డీని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. ఆ లెక్కన ఇప్పుడు చేస్తోన్న రుణమాఫీ సరిపోదన్నారు. ఇప్పుడు కేసీఆర్ ప్రభుత్వం చేస్తోంది రుణమాఫీనా? వడ్డీ మాఫీనా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే కేసీఆర్ రుణమాఫీ, నోటిఫికేషన్లు, డబుల్

వివరాలు 2లో..



## 50 నెలల్లోనే గ్రామ స్వరాజ్యానికి అర్థం తెచ్చాం...



77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి

- విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో స్వాతంత్ర్య వేడుకలు
- సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన జగన్
- సమరయోధుల బలిదానాన్ని గుర్తు చేసుకున్న సీఎం
- పేదలకు ఇళ్లు ఇవ్వకుండా అడ్డుకోవడం కూడా అంటరానితనమేనన్న జగన్
- 45 వేల బడుల రూపురేఖలు మార్చామని స్పష్టీకరణ

వివరాలు 2లో..



## తెలంగాణలో మున్సిపాలిటీలు దేశానికే ఆదర్శం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అన్ని రంగాల్లో సిరిసిల్ల అభివృద్ధి చెందుతోందన్నారు మంత్రి కేటీఆర్. వివిధ పథకాల ద్వారా నేతన్నకు అండగా నిలుస్తున్నామని.. మరమగ్గాల కార్మికులకు నేతన్న బీమా అమలు చేస్తున్నమని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన స్వచ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 సర్వేలో పారిశుధ్య విభాగంలో తెలంగాణాకు ఫైవ్ స్టార్ రేటింగ్ వచ్చిందని.. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. సిరిసిల్లా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. దేశంలో ఎక్కడా లేని




వివరాలు 2లో..

## మీరెలా పాలిస్తున్నారో మీకైనా అర్థం అవుతుందా కేటీఆర్?

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రభుత్వ పాలనలోని లోపాలను ఎత్తి చూపుతున్నందుకు ఒక ప్రముఖ పత్రిక సంస్థలను తొక్కేద్దామని సీఎం కేసీఆర్ 2014లోనే తనతో అన్నారని నాటి సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఐఏఎస్ ఆర్.చంద్రవదన్ ఆరోపించారు. తాజాగా.. దీనిపై రిటైర్డ్ ఐఏఎస్, ఎస్డీఎఫ్ కన్వీనర్ ఆకునూరి మురళి స్పందించారు. 'మీరేం

వివరాలు 2లో..



## కాళ్లకు చెప్పులు వేసుకొని జెండాను ఎగరవేసిన మంత్రి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశవ్యాప్తంగా 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే జాతీయ జెండాను ప్రముఖులు ఎగరవేసి అధికారులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఎర్ర కోటపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జాతీయ జెండాను ఆవిష్కరించగా.. మరోవైపు తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్.. గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగరవేసి, సెల్యూట్ చేసారు. ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాగా మరోవైపు స్వాతంత్ర్య దినోత్సవం నాడు మంత్రి మల్లారెడ్డి చేసిన పనికి ప్రజలు, రాజకీయ నాయకులు, అధికారులు మండిపడుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో అధికారుల అందరి ఎదుట జాతీయ జెండాను మంత్రి మల్లారెడ్డి ఎగరవేసారు. అయితే మంత్రి కాళ్లకు చెప్పులు వేసుకొని

వివరాలు 2లో..

TELTEL/2017/72695
శుభ తెలంగాణ
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
16 ఆగస్టు 2023
www.subhatelangana.in



# 50 నెలల్లోనే గ్రామ స్వరాజ్యానికి అర్థం తెచ్చాం

హైదరాబాద్(శుభ తెలంగాణ): పేదల అవసరాలు- ఆకాంక్షలు- ప్రగతి లక్ష్యంగా వీరి ఆకాంక్షల్ని - అవసరాల్ని ప్రగతిని దృష్టిలో ఉంచుకుని, గత 50 నెలల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ స్వరాజ్యానికి అర్థం తెచ్చిందని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సామాజిక న్యాయం అన్నది కేవలం నినాదం కాదు... అది అమలు చేసే విధానం అని నిరూపిస్తూ... రాష్ట్ర మంత్రి మండలిలో ఏకంగా 68 శాతం పదవుల్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకే ఇచ్చామన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ు మహనీయుల త్యాగనిరతిని గుర్తు చేస్తూ...
గాంధీజీ ఇచ్చిన అహింస - శాంతి సందేశాన్ని...
భగత్‌సింగ్ - సుభాష్ చంద్రబోస్ సాహసాన్ని...
మన టంగుటూరి, అల్లూరి, పింగళి త్యాగ నిరతిని...
వేలూ, లక్షల స్వాతంత్ర్య సమర యోధుల బలి దానాల్ని... గుర్తు చేస్తూ ఈ రోజు మన జాతీయ జెండా ఎగురుతోంది.
మువ్వన్నెల జెండా- 140 కోట్ల భారతీయుల గుండె.
ఈ జెండా... 140 కోట్ల భారతీయుల గుండె.
ఈ జెండా... కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు... జాతీయ పోరాటానికి, దానికి సమాంతరంగా జరిగిన సంఘ సంస్కరణ ఉద్యమాలకు ప్రతీక.
ఇది ఎప్పటికీ చెక్కు చెదరని భారతీయ సమైక్యతకు, భిన్నత్వంలో ఏకత్వానికి చిహ్నం. ఇది మన దేశ సార్వ భౌమత్వానికి, ప్రజాస్వామ్యానికి... 76 సంవత్సరాల క్రితం.. మన పూర్వీకుల త్యాగాల పునాదులమీద మన దేశం సాధించిన స్వతంత్రానికి గుర్తు.
అంతటి గొప్ప జెండా.. నిరంతరం మనకు స్ఫూర్తినిస్తుంది. అలాంటి ఈ జెండాకు మొత్తం రాష్ట్ర ప్రజల తరపున సెల్యూట్ చేస్తూ... ఈ రోజు కొన్ని ప్రత్యేక విషయాలను ఈ వేదికమీద నుంచి ప్రస్తావిస్తున్నాను.
76 ఏళ్ల ప్రయాణంలో ఈ దేశం, మన రాష్ట్రం ఎంతగానో పురోగమించాయని చెప్పటానికి కావాల్సిన ఉదాహరణలు అనేకం కనిపిస్తాయి.
ఆర్థిక వ్యవస్థకు మూలమైన మూడు రంగాల్లోనూ... అంటే వ్యవసాయం, పరిశ్రమ, సేవల రంగం... ఈ మూడింటిలోను ఇంతటి సుదీర్ఘమైన ఈ 76 ఏళ్ల కాలంలో ఎంతో ప్రగతి కనిపిస్తుంది. కానీ, అదే సమయంలో, స్థూలంగా కనిపించే ఈ వేగాన్ని అందుకోలేని... అందుకునే అవకాశాలు తగినంతగా రాని కుటుంబాలు, వర్గాలు, సామాజిక వర్గాలు, ప్రాంతాలు ఈ ఏడు దశాబ్దాల ప్రయాణంలో ఇంకా వెనకబడే ఉన్నాయి, కనిపిస్తాయి.

**పేదల అవసరాలు- ఆకాంక్షలు- ప్రగతి లక్ష్యంగా..**

వీరి ఆకాంక్షల్ని - అవసరాల్ని - ప్రగతిని దృష్టిలో ఉంచుకుని, గత 50 నెలల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంగా... మనం చేసిన ప్రధాన మార్పుల్ని క్లుప్తంగా వివరిస్తాను.
1) మొదటిది... గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అంటే.. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అదే గ్రామంలో ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళు, విలేజ్ క్లినిక్కుల ఏర్పాటుతో ఈ 50 నెలల్లోనే గ్రామ స్వరాజ్యానికి అర్థం తెచ్చాం.
వీటన్నింటితోపాటు బ్రాడ్ బ్యాండ్ సదుపాయంతో అక్కడే కడుతున్న డిజిటల్ లైబ్రరీలు కూడా గ్రామాల్లో మన కళ్ల ఎదుటే నిర్మాణంలో ఉన్నాయి. ఇది... ఈ 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో మరే ప్రభుత్వం చేయని గొప్ప మార్పు. గ్రామ స్వరాజ్యానికి ఇది గొప్ప నిదర్శనం.
పౌర సేవల్లో ఏది కావాలన్నా... అంటే బర్త్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, పెన్షన్, రేషన్, ప్రభుత్వ పథకాలు... ఇలా ఏది కావాలన్నా ఎక్కడెక్కడో ఉన్న కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితిని పూర్తిగా మార్చి... పౌర సేవల్ని ఇంటింటికీ వెళ్ళి తలుపుతట్టి, చిక్కటి చిరునవ్వుతో డెలివర్ చేసే గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం, వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చాం.
ఇది ఈ 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో డెలివరీ సిస్టంలో మరే ప్రభుత్వం చేయని గొప్ప మార్పు.
3) ప్రభుత్వం ఖర్చుపెట్టే ప్రతి రూపాయిలోనూ కేవలం 15 పైసలు మాత్రమే లబ్ధిదారులైన ప్రజలకు చేరుతున్నాయని దాదాపు 38 ఏళ్ల క్రితం అప్పటి ప్రధాని చెప్పిన మాటలు నానుడిగా మారిపోయి, ఇప్పటికీ ప్రచారంలో ఉన్నాయి.
అడుగడుగునా లంచాలు, వివక్ష వల్ల ప్రభుత్వ ధనం పేద లబ్ధిదార్లకు చేరని.. ఆ పరిస్థితిని పూర్తిగా మార్చి ఈ 50 నెలల కాలంలోనే, ఏకంగా రూ.2.31 లక్షల కోట్లను నేరుగా... ఎలాంటి లంచాలు లేకుండా, ఎలాంటి వివక్షకు తావులేకుండా... లబ్ధిదార్ల రాజకీయ పార్టీలు కూడా చూడకుండా పేదల చేతికందేలా.. వారి ఖాతాల్లో వేశాం. ఇది... ఈ 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో గతంలో మరే ప్రభుత్వం అమలు చేయని గొప్ప మార్పు.
4) ఇలా లంచాలు, వివక్ష లేకుండా మనందరి ప్రభుత్వం ఇచ్చిన డబ్బులో ప్రతి ఒక్క రూపాయినీ, లబ్ధిదార్లు పూర్తిగా సద్వినియోగం చేసుకుని, వారి కుటుంబాలకు గరిష్ఠ ప్రయోజనం కలగాలంటే... ఆ డబ్బును అక్కచెల్లెమ్మల పేరుమీద ఇవ్వాలని నిర్ణయించి... సంక్షేమ పథకాలన్నీ కూడా ప్రధానంగా అక్కచెల్లెమ్మల పేరుమీద ఉన్న వారి బ్యాంక్ ఖాతాలకే ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాం. మహిళా సాధికారత ద్వారా, వారి కుటుంబాల సాధికారతకు ఇలా దార్లు తెరుస్తున్నాం.
ప్రతి పథకం అమలులోనూ గతంలో జరగని విధంగా సోషల్ ఆడిట్‌ను తప్పనిసరి చేయటం ద్వారా పారదర్శకంగా లబ్ధిదార్ల జాబితాలను ఎంపిక చేయటంలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తున్నాం. ఇది ఈ 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో మరే ప్రభుత్వం చేయని మరో గొప్ప మార్పు కూడా.

5) సామాజిక న్యాయం అన్నది కేవలం నినాదం కాదు... అది అమలు చేసే విధానం అని నిరూపిస్తూ... రాష్ట్ర మంత్రి మండలిలో ఏకంగా 68 శాతం పదవుల్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకే ఇచ్చాం.
మన ప్రభుత్వంలో అయిదుగురు ఉప ముఖ్యమంత్రులు ఉంటే అందులో నలుగురు... ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సామాజిక వర్గాల వారే.
ఆలయ బోర్డులు మొదలు, వ్యవసాయ మార్కెట్ కమిటీల వరకు అన్నింటా చట్టం చేసి మరీ... ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలకు 50 శాతం పదవులు ఇచ్చిన తొలి ప్రభుత్వం కూడా మనదే.
- ఇది కూడా... ఈ 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో మరే ప్రభుత్వం చేయని గొప్ప మార్పుల్లో ఇది కూడా ఒకటి.
6) వికేంద్రీకరణను విధానంగా మార్చుకుని... రాష్ట్రం ఏర్పడిన తరవాత, ఇంతకు ముందు వరకు ఉన్న 13 జిల్లాలకు తోడు, మరో 13 జిల్లాలను ఏర్పాటు చేశాం.
- రాజధానుల్ని కూడా మూడు ప్రాంతాల హక్కుగా, రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతగా వికేంద్రీకరణ చేయబోతున్న ప్రభుత్వం కూడా మనదే.
- ఏకంగా 15 వేలకు పైగా విలేజ్, వార్డ్ సెక్రెటేరియట్లను ఏర్పాటు చేయటం ద్వారా, వికేంద్రీకరణలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించినది కూడా మనందరి ప్రభుత్వమే.
- ఇది... ఈ 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో మరే ప్రభుత్వం చేయని ఇంకో గొప్ప మార్పు.
7) ఈ నాలుగేళ్ల పాలనలోనే, రూపం మార్చుకున్న అంటరానితనం మీద, పేద వర్గాలను అణచివేస్తున్న ధోరణులమీద యుద్ధాన్ని ప్రకటించాం.
%--%అంటరాని తనం అంటే, ఫలానా వ్యక్తులు కేవలం భౌతికంగా ముట్టుకోటానికి వీల్లేదని దూరం పెట్టటం మాత్రమే కాదు... అంటరాని తనం అంటే... పేదలు ఏ బడిలో చదువుకుంటున్నారో ఆ గవర్నమెంట్ బడిని పాడు పెట్టటం, డబ్బున్నవారి పిల్లలకు ఒక మీడియం... పేదల పిల్లలకు మరో మీడియం అని వివక్ష పాటించి... పేదల పిల్లలు తెలుగు మీడియంలోనే చదవాలని బరితెగించి వాదించటం కూడా అంటరానితనమే.
అంటరాని తనం అంటే... పేదలు ఏ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటున్నారో ఆ ఆసుపత్రుల్లో ఉచిత సేవలు అందకుండా చేయటం... పేదలు ఏ బస్సు ఎక్కుతున్నారో ఆ బస్సును ప్రైవేటుకు అమ్మేయాలని చూడటం... అంటరానితనం అంటే... పేదలు కోరుకునే చిన్నపాటి ఇళ్ళ స్థలాన్ని, ఇంటిని వారికి ఇవ్వకుండా, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటం కూడా అంటరానితనమే.
అంటరానితనం అంటే... చివరికి కోర్టుల్లో రకరకాల కేసులు వేసి... పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వటానికి, ఇళ్ళు కట్టటానికి వీల్లేదని అడ్డుకోవటం కూడా అంటరానితనమే.
అంటరానితనం అంటే... ఏ పౌర సేవ కావాలన్నా పేదలు, మధ్యతరగతి వర్గాలవారు కార్యాలయాలు, కమిటీల చుట్టూ తిరిగేలా వారి సహనాన్ని పరీక్షించటం...
%--% అవ్వాతాతలు పెన్షన్ అందుకోవాలన్నా, రైతన్నలకు ఎరువులు కావాలన్నా పొద్దున్నే లేచి పొడవాటి క్యూల్లో నిలబడి... చివరికి ఆ క్యూలలోనే మనుషులు చనిపోతున్నా పాలకుల గుండెలు కరగకపోవటం... ఇవన్నీ కూడా రూపం మార్చుకున్న అంటరాని తనంలో, పేదల మీద పెత్తందారీ భావజాలంలో భాగాలే.

**రూపం మార్చుకున్న అంటరానితనంపై పోరాటం**

స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ళు గడుస్తున్నా, ఇప్పటికీ అలాగే మిగిలి ఉన్న... ఈ రూపం మార్చుకున్న అంటరానితనం మీద, పలు రూపాల్లో ఉన్న ఈ పెత్తందారీ భావజాలం మీద యుద్ధం చేస్తున్న ప్రభుత్వం మనది.
పేదలు గెలిచే వరకు... వారి బతుకులు బాగుపడేవరకు ఈ యుద్ధం కొనసాగుతుంది.
1947కు ముందు మనల్ని వేరే జాతి, వేరే దేశం పరిపాలిస్తే... దాన్ని మనం పరాయి పాలన అన్నాం. గొప్పదైన ఈ ప్రజాస్వామ్యంలో, ఇప్పటికి కూడా, మేం ఎప్పటికీ అధికారాన్ని అందుకోలేం అని, ఎప్పటికీ ఫలానా వారితో పోటీ పడలేం అని ఏ ఒక్క సామాజిక వర్గం, ఏ ఒక్క ప్రాంతం... ఏ ఒక్క కుటుంబం అనుకోకుండా మనమంతా సహకరిస్తేనే ప్రజాస్వామ్యానికి, స్వాతంత్ర్యానికి సహజమైన అర్థం.
అదే మన నవరత్నాల పాలనకు పరమార్థం.
8) ఇక, మరో ముఖ్యమైన మార్పును కూడా తీసుకు రాగలిగాం.
గొప్పదైన మన ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల సమయంలో పార్టీ తరపున ఇచ్చిన మేనిఫెస్టోను... ఎన్నికలు కాగానే చెత్తబుట్టలో పడేసే దుష్ట సంప్రదాయాన్ని తుదముట్టించాం.
ఎన్నికలు అయిన తరవాత... మళ్ళీ అదే మేనిఫెస్టోను ఇంటింటికీ పంపి... ఈ మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించి, ఇందులో ఇవి చెప్పాం.. ఇవి చేశాం... ఇలా 98.5 శాతం వాగ్దానాల్ని ఇప్పటికే అమలు చేశాం అని ప్రింట్ కొట్టి మరీ ప్రజల గడపగడపకూ వెళ్ళటం..., వారికి ఆ అమలు చేసిన మేనిఫెస్టోను చూపి వారి ఆశీస్సులు తీసుకోవటం ఇది, ఈ 76 ఏళ్ల స్వతంత్ర భారత రాజకీయ చరిత్రలో... మరే ప్రభుత్వం చేయని ఒక మహా సాహసం... ఒక పెద్ద మార్పు కూడా.
9) మరో మార్పు%--% అర్హత ఉండి కూడా ఏ కారణం చేత అయినా, ప్రభుత్వ పథకాలను అందుకోలేకపోయిన వారికి న్యాయం చేయటానికి సంబంధించినది.
%--% సకాలంలో దరఖాస్తు చేసుకోకపోవటం వల్లో, వెరిఫికేషన్ సమయంలో అందుబాటులో ఉండకపోవటం వల్లో, ఇతరత్రా మరే కారణాల వల్లో సంక్షేమ పథకాలను అందుకోలేకపోయిన వారందరికీ మళ్ళీమళ్ళీ అవకాశం ఇచ్చి... ఈ లెఫ్ట్ ఓవర్ బెనిఫిషియరీలకు కూడా పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూడా భారతదేశ చరిత్రలో... మనది మాత్రమే. ఇది ఈ 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో మరే ప్రభుత్వం చేయని ఇంకో గొప్ప మార్పు.

**ఆరు ప్రధాన రంగాల్లో మార్పు- క్లుప్తంగా..**

నా ప్రసంగాన్ని ముందుకు తీసుకువెళుతూ... 6 ప్రధాన రంగాల్లో, మన ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పుల్లో మచ్చుకు 10 ప్రధాన మార్పుల్ని క్లుప్తంగా మీ ముందు ఉంచుతాను.

**అన్నదాతకు అండగా- సాగురంగంలో మార్పులు**

మొదటగా%--% మన వ్యవసాయ రంగంలో తీసుకువచ్చిన ప్రధానమైన 10 మార్పుల్ని చూస్తే...
1) రాష్ట్రంలోని 52 లక్షల మంది రైతన్నలకు ప్రతి ఏటా రూ.13,500 చొప్పున రైతు భరోసా పెట్టుబడి సాయంగా అందిస్తున్న ప్రభుత్వం మనది.
2) విత్తనం నుంచి పంట అమ్మకం వరకు రైతుకు తోడుగా ఉండేలా, దేశానికే ఆదర్శంగా నిలిచేలా ఏకంగా 10,778 రైతు భరోసా కేంద్రాలను గ్రామ స్థాయిలోనే ఏర్పాటు చేసి రైతన్నను చేయిపట్టుకుని నడిపిస్తున్న ప్రభుత్వం కూడా మనది.
3) పంటల బీమాగా రైతన్న ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా... మొత్తం పంటల బీమాను చెల్లిస్తున్న ప్రభుత్వం మనదే.
ఆర్బీకే స్థాయిలోనే ఈ క్రాప్‌ను అమలు చేయటం ద్వారా, పంట పండించే రైతన్నకు ప్రతి విషయంలోనూ పారదర్శకంగా మంచి చేస్తున్న ప్రభుత్వం కూడా మనది.
4) ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి అదే సీజన్ ముగిసేలోగానే, రైతులకు నష్టపరిహారం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూడా మనదే.
5) వ్యవసాయానికి పగటిపూట 9 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందిస్తున్న ప్రభుత్వం మనది. ఆక్వా జోన్లలో ఉన్న ఆక్వా రైతులకు, రూ.1.50కే విద్యుత్తు ఇస్తున్న ప్రభుత్వం కూడా మనదే.
6) పాడి రైతుకు పాల వెల్లువ కార్యక్రమం ద్వారా, ఈ 50 నెలల్లోనే... లీటరుకు రూ.10 నుంచి రూ. 22 వరకు అదనంగా ఆదాయం సమకూర్చిన ప్రభుత్వం కూడా మనదే.
7) మూతపడిన చిత్తూరు డెయిరీ సహా... సహకార సంఘాలకు జీవం పోసిన ప్రభుత్వం కూడా మనదే.
100 ఏళ్ల తర్వాత సమగ్ర సర్వే...
8) 100 ఏళ్ళ తరవాత, మళ్ళీ సమగ్ర భూ సర్వే చేసి, రికార్డులు అప్‌డేట్ చేసి... ఇక భూ వివాదాలకు స్వస్తి పలుకుతూ రైతులకు మంచి చేస్తున్న ప్రభుత్వం మనది.
9) ఏకంగా 19.17 లక్షల కుటుంబాలకు మేలు చేస్తూ... 34.72 లక్షల ఎకరాలను, ఈ 50 నెలల కాలంలోనే పూర్తి హక్కులతో రైతులు, భూయజమానుల చేతిలో ఉంచాం.
%--% ఇందులో 20 ఏళ్ళు దాటిన అసైన్డ్ భూముల సాగు హక్కుదార్లకు వాటి మీద పూర్తి హక్కులు కల్పించటం ద్వారా 15.21 లక్షల సాగు హక్కుదార్లను 27.41 లక్షల ఎకరాలకు యజమానులుగా చేయటం జరిగింది. ఇందులో ప్రధానంగా ఎస్సీ బీసీ వర్గాల వారే ఎక్కువగా ఉన్నారు.
%--%1.54 లక్షల ఎస్టీ రైతులకు 3.23 లక్షల ఎకరాలను డీకేటీ/ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాగా ఇవ్వటం జరిగింది.
చుక్కల భూముల జాబితా నుంచి 1.07 లక్షల రైతులకు చెందిన 2.06 లక్షల ఎకరాల భూముల్ని తొలగించి వారిని పూర్తి హక్కుదార్లుగా మార్చటం జరిగింది.
వీరితోపాటు షరతులు గల పట్టా కలిగిన మరో 22 వేల మంది రైతులకు 33 వేల ఎకరాల మీద పూర్తి హక్కులు ఇవ్వటం జరిగింది.

**వడి,వడిగా సాగునీటి రంగం**

10) సాగునీటి రంగాన్ని తీసుకుంటే.. జలయజ్ఞంలో ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్నాం. ఇప్పటికే నెల్లూరు బ్యారేజి, సంగం బ్యారేజి, అవుకు రెండో టన్నెల్ పూర్తి చేశాం. భూ సేకరణ, పునరావాస సమస్యలన్నింటినీ పరిష్కరించటంతో పాటు కాల్వల సామర్థ్యాన్ని పెంచి పులిచింతల, గండికోట, చిత్రావతి, పైడిపాలెం, బ్రహ్మం సాగర్ రిజర్వాయర్లన్నింటిలో నీటిని పూర్తి స్థాయిలో నింపగలుగుతున్నాం.
రాయలసీమ ప్రాజెక్టుల్లోకి శ్రీశైలం నుంచి వరద సమయంలో త్వరిత గతిన నీరు నింపేందుకు కాల్వల సామర్థ్యం పెంచటంతోపాటు, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి.
%వెలుగొండ ప్రాజెక్ట్‌లో మొదటి టన్నెల్ మనమే పూర్తి చేసి... రెండో టన్నెల్ పనులు మరో రెండు నెలల్లో పూర్తికాబోతున్నాయి.

# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్: ప్రధాని మోదీ

- మొదటి పేజి తరువాయి

"మన దేశం శత స్వాతంత్ర్య దినం జరుపుకునే నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని నేను బలంగా నమ్ముతున్నాను. నా దేశ శక్తి సామర్థ్యాలు, వనరుల లభ్యత ఆధారంగా నేను ఈ మాట చెబుతున్నాను. కాకపోతే ఇందుకోసం మనం మూడు శత్రువులు.. అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపులపై పోరాడాలి" అని ప్రధాని ప్రకటించారు. అవినీతికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.
దీనిపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ప్రజాస్వామ్యంలో కుటుంబ రాజకీయాలకు చోటు ఉండకూదన్నారు. ఈ సందర్భంగా ప్రధాని కాంగ్రెస్ పార్టీని లక్ష్యం చేసుకున్నారు. "నేడు పరివార్వాద్ (కుటుంబ రాజకీయాలు), బుజ్జగింపులు మన దేశాన్ని నాశనం చేస్తున్నాయి. ఒక రాజకీయ పార్టీకి కేవలం ఒక కుటుంబమే ఇన్ చార్జ్ గా ఎలా ఉంటుంది? వారి జీవిత మంత్రం ఒక్కటే.. పార్టీ అంటే కుటుంబం. కుటుంబం కోసం, కుటుంబం కొరకు" అంటూ విమర్శలు కురిపించారు.
"మేము 2014లో అధికారంలోకి వచ్చే నాటికి భారత్ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో 10వ స్థానంలో ఉంది. 140 కోట్ల భారతీయుల కృషితో 5వ స్థానానికి చేరుకున్నాం. లీకేజీలకు చెక్ పెట్టి, ఆర్థిక వ్యవస్థను బలంగా మార్చాం. వచ్చే ఐదేళ్లలో మూడో స్థానానికి చేరుకోవడం ఖాయం" అని ప్రధాని చెప్పారు.ద
పేదరికం తగ్గడంతో మధ్యతరగతి సామర్థ్యాలు ఎన్నో రెట్లు వృద్ధి చెందాయన్నారు. గడిచిన ఐదేళ్లలో 13.5 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటకు వచ్చినట్టు చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశరాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మధ్యతరగతి ప్రజల సొంతింటి కల తీరే ఓ కొత్త పథకం గురించి ప్రస్తావించారు.
"కొత్త ప్రపంచంలో భారత్‌ను విస్మరించడం ఎవ్వరి తరమూ కాదు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారానికి కొత్త పథకం ప్రవేశపెట్టబోతున్నాం.
బ్యాంకు రుణాలపై రాయితీ ఇచ్చే కొత్త పథకానికి శ్రీకారం చుడతాం. పట్టణ ప్రాంతాల దిగువ, మధ్యతరగతి సొంతింటి కల సాకారమే లక్ష్యంగా పథకాన్ని రూపొందిస్తున్నాం. లక్షల్లో ప్రయోజనం కల్పించే ఈ పథకం పూర్తి వివరాలను త్వరలో ప్రకటిస్తాం" అని ప్రధాని పేర్కొన్నారు, దీంతో, ఈ కొత్త పథకం ఏమై ఉంటుందా? అని దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది.

## ఆంధ్రా పాలకుల హయాంలో కన్నీళ్లు.. తెలంగాణ వచ్చాక కళకళలు

- మొదటి పేజి తరువాయి

స్వర్ణప్రాషన్ ద్వారా రోగనిరోధక శక్తి పెరిగి పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండడానికి ఉపయోగపడుతుందని అన్నారు. గతంలో ఈ డ్రాప్స్ ని పిల్లలందరికీ క్రమం తప్పకుండా ఇచ్చేవారు. ఈ కార్యక్రమం కోసం స్వర్ణప్రాషన్ తయారు చేసేందుకు ముందుకు వచ్చిన హరే కృష్ణ హరే రామ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కోటి 10 లక్షల రూపాయల స్వర్ణప్రాషన్ తయారుచేసి ఉచితంగా పంచేందుకు ముందుకు వచ్చిన హరే కృష్ణ హరే రామ సంస్థ వారికి ధన్యవాదాలన్నారు. ఈ డ్రాప్స్ 10 నెలలు వాడడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి ఎంతగానో ఆరోగ్యవంతంగా తయారవుతారని తెలిపారు. బంగారం ఉపయోగించి తయారు చేసే ఈ ఆయుర్వేద డ్రాప్స్ ని 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు తీసుకోవచ్చని తెలిపారు. అదే విధంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కండ్ల కలక రాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. కండ్ల కలక గాలిలో కానీ వేరే విధంగా కానీ రాదు అది ముట్టుకోవడం వల్ల వస్తుంది. కాబట్టి దానికి భయపడాల్సిన అవసరం లేదు. వాటికి సంబంధించిన అన్ని ఆయింట్మెంట్స్, డ్రాప్స్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని అన్నారు. 3,80,000 మందికి పిల్లకి రాష్ట్రవ్యాప్తంగా కండ్ల కలక రాకుండా ఉండేందుకు ఉచితంగా నివారణ ఆయుర్వేద మందులను ప్రభుత్వం పంపిణీ చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సిద్దిపేట్ బాయ్స్ హై స్కూల్లో ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో కండ్ల కలక రాకుండా జాగ్రత్త పడేందుకు ఆయుర్వేద మందు ఉపయోగపడుతుందని తెలిపారు. కొద్ది కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే కండ్ల కలక రాకుండా జాగ్రత్త పడవచ్చని అన్నారు. ఒకవేళ వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి సరైన వైద్యం తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నామని మంత్రి తెలిపారు.

## త్వరలో కొత్త పీఆర్సీ ప్రకటిస్తాం

- మొదటి పేజి తరువాయి

చేతిలో చితికిపోయిన తెలంగాణ ఇప్పుడు.. అనేక రంగాల్లో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. తెలంగాణ ఆచరిస్తుంది. దేశం అనుసరిస్తుంది అన్నట్టుగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ప్రజల ఆశయాలకు, అవసరాలకు అనుగుణంగా బీఆర్ఎస్ పాలన సాగుతోందని చెప్పారు. రాష్ట్రం ఏర్పాడ్డాక ప్రజల కష్టాలు తొలిగించామని కేసీఆర్ చెప్పారు. ఒకప్పుడు నీటి చుక్క కోసం అలమటించిన తెలంగాణలో ఇప్పుడు జలధారాలు పారుతున్నాయన్నారు.
తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు కేసీఆర్. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో రెండు దశల్లో రాష్ట్రంలోని రైతులకు దాదాపు 37 వేల కోట్ల రూపాయల పంట రుణాలను మాఫీ చేసిందని తెలిపారు. దేశం మొత్తం మీద రైతులను ఈ తరహాలో రుణ విముక్తులను చేసిన ప్రభుత్వం మరొకటి లేదని తాను సగర్వంగా ప్రకటిస్తున్నానమన్నారు. . రైతు సంక్షేమంలో తెలంగాణకు సాటి రాగల రాష్ట్రం దేశంలో మరొకటి లేదని స్పష్టం చేశారు. సంపద పెంచు - ప్రజలకు పంచు అనే సదాశయంతో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రాష్ట్రంలో పేదరికం తగ్గుతుందని, తలసరి ఆదాయం పెరుగుతున్నదని అన్నారు కేసీఆర్. జాతీయ స్థాయిలో నమోదయిన సగటు పేదరికంతో పోల్చిచూస్తే తెలంగాణలో పేదరికం అందులో మూడోవంతుగా నమోదైందని చెప్పారు. ఈ నివేదిక ప్రకారం 2015-16 నాటికి తెలంగాణలో 13.18 శాతంగా ఉన్న పేదరికం, 2019-21 నాటికి 5.88 శాతానికి దిగివచ్చిందని . అంటే, ఏకంగా 7.3 శాతం పేదరికం కనుమరుగైందని కేసీఆర్ తెలిపారు.

## మీరెలా పాలిస్తున్నారో మీకైనా అర్థం అవుతుందా కేటీఆర్?

- మొదటి పేజి తరువాయి

పరిపాలన చేస్తున్నారో మీకు అర్థం అవుతుందా కేటీఆర్, మీ తప్పుడు పద్దతులను మీ అవినీతిని ఎత్తి చూపిస్తున్నారని మీరు అంత పెద్ద మీడియాను ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకావడానికి పిలవరా? అధికారం మత్తులో ఉండి ప్రజాస్వామ్యంలో ఉన్నామని మరచిపోతున్నారు. ఇది మీ సొంత కార్యక్రమం కాదు కదా' అని ట్వీట్ చేశారు.

## కాళ్లకు చెప్పులు వేసుకొని జెండాను ఎగరవేసిన మంత్రి

- మొదటి పేజి తరువాయి

జెండాను ఎగరవేయడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక మంత్రి అయి ఉండి కాళ్లకు చెప్పులు వేసుకుని జాతీయ జెండాను ఎగరవేయడం ఏంటని మండిపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అమోయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ అభిషేక గత్య, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో పాటు ప్రజా ప్రతినిధులు అందరూ చూస్తుండగానే మంత్రి మల్లన్న జాతీయ జెండాను అలా ఎగరవేయడం గమనార్హం. మంత్రి చెప్పులు వేసుకుని జాతీయ జెండాను ఎగరవేస్తున్న అధికారులు అందరూ చూస్తూ ఉండిపోయారే తప్ప ఏమీ చేయలేకపోయారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ విముక్తి కోసం ప్రాణాలను ఇచ్చిన వారిని మంత్రి మల్లారెడ్డి గౌరవించకపోవడం దారుణమని ప్రజలు అనుకుంటున్నారు.

## తెలంగాణలో మున్సిపాలిటీలు దేశానికే ఆదర్శం

- మొదటి పేజి తరువాయి

విధంగా రైతన్నల సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. దేశంలోనే వ్యవసాయరంగంతో పాటు.. అన్ని రంగాలకు 24 గంటల కరెంటు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని మంత్రి కేటీఆర్ చెప్పారు. దుక్కి దున్నిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొంటోందని.. గత ప్రభుత్వాలు 200 వందల పెన్షన్ ఇస్తే సీఎం కేసీఆర్ రూ. 2016, వికలాంగులకు 4016 ఇస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హర్ ఘర్ జల్ యోజన పథకం ప్రారంభించామన్నారు. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా గురుకులాలు ఏర్పాటు చేశామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. అమ్మ ఒడి వాహనం, ఆరోగ్య లక్ష్మి వంటి పథకాలను నీతి అయోగ్ అభినందించిందని మంత్రి కేటీఆర్ వివరించారు. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానా అనే నినాదం నుంచి.. ఛలో పోదాం పదరా సర్కారు దవాఖానాకు అనేలా రోగులకు తెలంగాణ ప్రభుత్వం భరోసానిచ్చిందన్నారు. గురుకులాల్లో చదివే విద్యార్థులపై 1 లక్షా 25 వేలు ఖర్చు చేస్తున్నామని మంత్రి చెప్పారు.

## ఎవరి బెదిరింపులకు భయపడేది లేదు

- మొదటి పేజి తరువాయి

బెడ్రూమ్ ఇళ్లు కట్టిస్తానని చెబుతున్నాడన్నారు. అయితే, కేసీఆర్ ఏం చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు భూముల విక్రయానికి తెరలేపిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని సమీక్షిస్తామన్నారు. అలాగే, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలపై కూడా రేవంత్ స్పందించారు. ఎస్సీ వర్గీకరణ ఎవరి పేటెంట్ కాదన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన విధానం ఉందని, తమ కమిట్మెంట్‌కు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. దామాషా పద్ధతి ప్రకారం వర్గీకరణ ఎలా చేయాలో తమకు తెలుసునని చెప్పారు. ఎవరి వకాల్తాలు అవసరం లేదని, అలాగే ఎవరి బెదిరింపులకు భయపడేది లేదన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
16 ఆగస్టు 2023
www.subhatelangana.in


# మరణం లేని ప్రజల పాట గద్దర్

● కవి హృదయం సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి



**శుభ తెలంగాణ :**జనగామ:జనగామ జిల్లా కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో స్థానిక నవనిర్మాణ యూత్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు. యూత్ అధ్యక్షుడు బొమ్మగాని భూపతి సభకు అధ్యక్షత వహించగా, కవి హృదయం సాహిత్య వేదిక జనగామ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు కవి గాయకులు పెట్లోజు సోమేశ్వరాచారి ముఖ్యఅతిథిగా హాజరై పీడిత ప్రజల పక్షాన నిలబడ్డ ప్రజల పాట గద్దర్ కు మరణం లేదన్నారు. గద్దర్ కు నివాళులర్పించడం అంటే ప్రజా సాంస్కృతిక ఉద్యమాన్ని కొనసాగించి ప్రజా యుద్ధనౌక ఆశయాలను, ప్రజాస్వామిక తెలంగాణ అవసరాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాలన్నారు.
విశిష్ట అతిథులుగా జి. వై. గిరి ఫౌండేషన్ చైర్మన్ ప్రజా కళాకారుడు జి కృష్ణ మాట్లాడుతూ గద్దర్ అనేక అంశాల మీద పాటలు రాసి పీడిత ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. జరసం అధ్యక్షులు అయిలా సోమనరసింహచారి మాట్లాడుతూ పరిస్థితులకు అనుగుణంగా తన భావజాలాన్ని మార్చుకున్న తత్వవేత్త గద్దర్ అన్నారు.ప్రజా కళాకారులు కళారత్న కడకంచి పాపయ్య,గుగ్గిళ్ళ నర్సయ్య మాట పాట అందరినీ ఆకట్టుకుంది, చిన్న వయసులో ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన నవనిర్మాణ యూత్ సభ్యులను ప్రతి ఒక్కరు అభినందించారు.
ఈ కార్యక్రమంలో లక్ష్మక్క పెల్లి సర్పంచ్ పుస్కూరి శోభారాణి సంపత్ రావు, ఎంపీటీసీ వాంకుడోత్ రామకోటి, గ్రామ ప్రజా ప్రతినిధులు,డప్పు రవి, ప్రజా కళాకారులు నక్క లింగన్ యాదవ్, ఓయూ జేఏసీ డాక్టర్ నరేందర్ పవర్, యూత్ సభ్యులు బొమ్మగాని భూపతి, పండుగ శ్రీకాంత్, నార్లపురం శివాజీ, జిట్టబోయిన కుమార్ ,జిట్టబోయిన యాకన్న యాట వెంకటేష్ నార్లపూరం నవీన్,పండుగ హరీష్ ,పావిరాల మహేష్ ,దయ్యాల యాకన్న ,బొమ్మాగాని వరుణ్ రుద్రదేవ్ ,పండుగ అరవింద్,నక్క మురళి కృష్ణ,పండుగ శ్రవణ్ కుమార్, నార్లపురం శ్రావణ్ కుమార్ పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నడిగడ్డ తండాలోఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**శుభ తెలంగాణ :**స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మియాపూర్ ప్రాంతంలో నడిగడ్డ తండాలో %జ్రూ% క్యాంపు వద్ద మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కన్వీనర్ వి. తుకారం నాయక్ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి అయిన ఇప్పటికీ మన ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు లాభాలను అందించడంలో విఫలమయ్యాయి ఈ స్వసంత్రం కోసం గాంధీ , సుభాష్ చంద్రబోస్ , భగత్ సింగ్ , అంబేద్కర్ , లాంటి ఎందరో మహానుభావులు వాళ్ల ప్రాణాలను లెక్కచేయకుండా మన దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం నిమిత్తం గిరిజన బందు ప్రవేశపెట్టాలని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 10% రిజర్వేషన్లను అమలు చేయాలని వీటితోపాటు పోడు చేస్తున్న ప్రతి గిరిజనలకి హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన అన్నారు. భూమిలేని గిరిజనులకు హామీ ప్రకారంగా మూడెకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన అన్నారు. ఈ పాలకవర్గాలు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే గిరిజనలు అందరూ ఐక్యంగా సమరశీలపోరాటాలకు సంసిద్ధులు కావాలని ఆయన అన్నారు . అనంతరం ఐకమత్యమే మహాబలం మనం కూడా ఐక్యమత్తంగా అందరూ కలిసి మన హక్కులను పొందాలని గిరిజన సంక్షేమలకు ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమం సీతారాం అధ్యక్షన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తిరుపతి నాయక్, స్వామి నాయక్, గోపి నాయక్, వి. లక్ష్మణ్, సురేష్, ప్రకాష్, చందు, రాకేష్, అబ్రహన్, సోమేశ్వరరావు, ఆంజనేయులు, హరి నాయక్, విశ్వనాథ్, జైపాల్, వి. రాము, వి.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి మున్సిపాలిటీ లో ఘనంగా 77 వ స్వాతంత్ర వేడుకలు.



**శుభ తెలంగాణ :** 77 వ స్వాతంత్ర దినోత్సవాని పురస్కరించుకొని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ గడ్డల్లో అక్కడి స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ శ్రీవిద్య-ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చాక భారతీయులందరు స్వభావంతో జీవిస్తున్నారని.ఎందరో మహానుభావుల త్యాగమే ఈ స్వాతంత్రం అని కొనియాడారు.ఈ జెండా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు పోచమ్మ గడ్డ యువకులు.అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో పతాకావిష్కరణ



**శుభ తెలంగాణ :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పార్టీ
కార్యాలయ ఆవరణలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా....
పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి
అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రాజీవ్ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఫ్రీడం వాక్ కార్యక్రమంలో పాల్గోని రాజీవ్ చౌరస్తాలో చిరు వ్యాపారులకు స్వీట్లు పంచుతూ పాలకుర్తి నియోజకవర్గం సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అనుముల మల్లా రెడ్డి, ఎస్సీ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్,జిల్లా నాయకులు చిలువేరు పెంటయ్య, కారుపోతుల శ్రీనివాస్, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్,దేవరుప్పుల మండల అధ్యక్షులు పెద్ది క్రిష్ణమూర్తి గౌడ్, కొడకండ్ల మండల అధ్యక్షులు ధరవాత్ సురేష్ నాయక్,తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు జక్కుల రాంరెడ్డి,పెద్దవంగర మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, రాయపర్తి మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,మండల మహిళా అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు దారావత్ రాజేష్ నాయక్, ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి,నియోజకవర్గ యూత్ కార్యదర్శి కమ్మగాని మహేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ పాలకుర్తి మండల అధ్యక్షులు మాదాసు హరీష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్, బీ సి సెల్ మండల అధ్యక్షులు భైకాని ఐలేష్ యాదవ్,మూత్తరం ఎంపీటీసీ బొమ్మగాని మానస – భాస్కర్,
పాలకుర్తి ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల – నాగయ్య,బమ్మెర గ్రామ సర్పంచ్ జలగం నాగ భాషణం,తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బక్క పుల్లయ్య,పాలకుర్తి మండల సోషల్ మీడియా కో – ఆర్డినేటర్ కొండ శ్రీను,
పాలకుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య ఈరవెన్ను గ్రామ శాఖ అధ్యక్షులు బిర్రు సోమయ్య, బొమ్మెర గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సురేష్ గౌడ్,పాలకుర్తి వార్డ్ మెంబర్లు పెనుగొండ రమేష్, గాదెపాక ఎల్లయ్య,మండల నాయకులు భైరు భార్గవ్,బానోత్ రమేష్ నాయక్,ముస్కు సుధాకర్,యువజన నాయకులు బోడ మహేందర్,దేవేందర్ నాయక్,బత్తిని అశోక్ గౌడ్,కమ్మగాని శ్రావణ్ గౌడ్, ఎండీ అజీజ్, హతీరామ్, బానోత్ అనిల్ నాయక్,గణేష్,ముస్కు అనిల్,అన్ని మండలాల ముఖ్య కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,మహిళా నాయకురాళు ,,అనుబంధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 77 వ స్వాతంత్రన దినోత్సవాని నిర్వహించిన చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యం. ఈనాడు



**శుభ తెలంగాణ :**77 వ స్వాతంత్ర దినోత్సవాని పురస్కరించుకొని సుచిత్ర చెన్నై షాపింగ్ మాల్ సిబ్బంది మరియు యాజమాన్యం కలిసి జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.సుచిత్ర బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా కార్యక్రమానికి తదితరులు పాల్గొన్నారు.తివర్ణ పతాకం యొక్క చిహనాన్ని చూపేందుకు సిబ్బంది మొత్తం మూడు రంగుల జెండా కలర్ గల దుస్తువులను ధరించి తమ యొక్క ఐక్యతను చాటారు.పూర్తిగా తెల్లంని దుస్తులతో జతపరిచిన మూడు రంగుల జెండా కలర్ వచ్చేలా సిబ్బంది మొత్తం దుస్తువులను ధరించారు.మాల్ ఎదురుగా ఏర్పాటు చేసిన జెండాను బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్ చేతుల మీదగ జెండాను ఎగరవేశారు.వారు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న తమ బ్రాంచ్ లో సిబ్బంది మమేకమై తెలుగు జాతి పండుగలను మరియు జాతీయత పండుగలను నిర్వహించుకోవడం చాల సంతోషంగా ఉందని కుల మతాలకు అతీతంగా భారత దేశంలో ఉన్న భారత పౌరులందరం కలవడం చాల ఆనందదాయకమని కొనియాడారు.తమ మాల్ లో ఇతర రాష్టాల యువత ఉద్యోగ రిత్యా తమ మాల్లో పనిచేస్తున్నారని.వారికీ ఉపాధిని కల్పిస్తూ మాల్లో ఒక్కరిగా చూసుకుంటూ ఎలాంటి పండుగలు.కార్యక్రమాలు ఉన్న అందరిని కలుపుకోవడం తమ లక్ష్యం అని అన్నారు.గత సంవత్సరం కూడా జెండా పండుగను నిర్వహించామని అంతే కాకుండా తెలుగు పండగలను అన్నింటిని కూడా ఒక్క కుటుంబ సభ్యులుగా ఉంటూ జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎందరో మహానుభావుల త్యాగమే ఈ స్వాతంత్రం అని ప్రతి భారతీయుడు ఎంతో గొప్పంగా జాతి విలువలను కాపాడుకునేలా ఈ భూమిపై బ్రతకాలని జాతికి ఉన్న గౌరవాన్ని ఇతర దేకాశాలకు తెలియపరిచేలా ఉండాలని యువతకు వారు పిలుపునిచ్చారు.యువకులందరు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిగమించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహానుభావుల త్యాగఫలితమే ఈ 77 వ స్వాతంత్ర వేడుకలు:-భైరి ప్రశాంత్ గౌడ్.





**శుభ తెలంగాణ :**77 వ స్వాతంత్ర దినోత్సవాని పురస్కరించుకొని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు భైరి ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 77 వ స్వాతంత్ర వేడుకల్లో పాల్గొని జెండాను ఎగరవేశారు.వారు మాట్లాడుతూ 77 వ స్వాతంత్ర వేడుకలు అందరితో జరుపుకోవడం చాల సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో కూడా ప్రజలందరితో కలిసి ఇలాంటి జెండా వేడుకలను మరింత వైభోపేతంగా నిర్వహిస్తామని యువకులందరు ఐక్యతతో ఉండాలని యువకులకు వారు పిలుపునిచ్చారు.ఎందరో మహానుభావుల త్యాగమే ఈ స్వాతంత్రం అని కొనియాడారు.ఈ జెండా కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి. జైబెరి మాధవి-గోపాల్ రెడ్డి.రేణుక-అశోక్ రెడ్డి.కావాలి గోపాల్.అంజి ముదిరాజ్.ఎర్రోళ్ల కృష్ణ.నవీన్.రాము గౌడ్.శ్రీనివాస్ గౌడ్.బబ్బి గౌడ్.శ్రీకాంత్ గౌడ్.కాంగ్రెస్ పార్టీ నాయకులూ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన ఎస్సై నాగమలేశ్వర రావు




**శుభ తెలంగాణ :** ప్రకాశం జిల్లా కంభం మండలం లోని స్థానిక పోలీస్ స్టేషన్లో 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కంభం మండలం లోని స్థానిక పాటశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం కార్యక్రమం లో భాగంగా ఎస్సై నాగమలేశ్వర రావు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై నాగమలేశ్వర రావు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలం, మరెందరో అసువులు బాసిన వారందరి జ్ఞాపకంగా సంతోషంగా పండుగలా ఈ వేడుకలను నిర్వహించుకోవటం మన అదృష్టం అని అన్నారు.మనందరికీ ఈ స్వేచ్ఛ వాయువులు ఇచ్చిన స్వాతంత్ర సమరయోధుల అందరికీ శిరస్సు వంచి ప్రతి భారతీయుడు వందనం చెయ్యాలని సూచించారు.తదుపరి విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్సై నాగమలేశ్వర రావు తమ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చౌదరిగూడ గ్రామ పంచాయతీ 76 స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**శుభ తెలంగాణ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ లో,చౌదరిగూడ పాఠశాలలో,అంబేద్కర్ యువజన సంఘం,పద్మావతి కాలనీ,రుద్ర ఎంక్లేవ్,వెంకటాద్రి టౌన్షిప్ థర్డ్ ఫేస్ ,సాయి దుర్గ నగర్, రేణుక ఎల్లమ్మ కాలనీ మాక్తా పాఠశాల,సాధత్అలిగూడ పాఠశాల, మరియు పలు కాలనీల లో జాతీయ జెండాను సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ ఆవిష్కరించారు సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ గారు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం 2023: స్వాతంత్ర్య దినోత్సవం (స్వతంత్రత దివస్) ఆగస్టు 15న జరుపుకుంటారు మరియు దీనిని భారతదేశంలో జాతీయ సెలవుదినంగా ప్రకటించారు .
1947 ఆగస్టు 15 న , ఉపఖండంలో దాదాపు 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనకు ముగింపు పలికి భారతదేశానికి స్వాతంత్ర్యం లభించింది . స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసి, తమ అచంచలమైన దృఢత్వం మరియు దేశభక్తితో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని చివరకు తిరోగమనం చేయవలసి వచ్చిన లక్షలాది మంది మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనం స్మరించుకుంటున్నందున ఇది భారతీయులందరికీ ఎనలేని గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కుర్ర మహేందర్ గౌడ్, ఎంపీటీసీ లు భాస్కర్ రెడ్డి, రామారావు,వార్డ్ సభ్యులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు,పలు కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ హైస్కూల్ నందు స్వాతంత్ర దినోత్సవం లో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ రఫాని



**శుభ తెలంగాణ :** పట్టణంలోని శారద జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరిగినటువంటి 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్మన్ షేక్. రఫ్ఫాని పాల్గొన్నారు ఈ సందర్భంగా శారద జిల్లా పరిషత్ చైర్మన్ అయినటువంటి ఎడ్ల సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమం నందు స్థానిక కౌన్సిలర్ అయినటువంటి ఎడ్ల ఇందిరా స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు

# క్లీన్ ఆంధ్ర ప్రదేశ్- జగనన్న స్వచ్ఛ సంకల్పం స్టాల్ ఏర్పాటు చేసిన వైస్ చైర్మన్ పులి శాంతి గారికి ప్రశంసా పత్రం

**శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో క్లీన్ ఆంధ్ర ప్రదేశ్- జగనన్న స్వచ్ఛ సంకల్పం- క్లీన్ కనిగిరి కార్యక్రమం మంగళవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో కనిగిరి పురపాలక సంఘం తరఫున ఘనవ్యర్థ పదార్థాల నిర్వహణ స్టాల్ ను మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మేరుగ నాగార్జున గారికి, కలెక్టర్ %గా వా% దినేష్ కుమార్ గారికి, ఎస్.పి మల్లికా గార్గ్ గారికి, ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి గారికి, బాలినేని శ్రీనివాస రెడ్డి గారికి తడిచెత్త ,పొడి చెత్త ,ప్రమాదకరమైన చెత్త ఎలా వేరు చేయాలని నమూనాల ద్వారా వివరించడం జరిగింది. కనిగిరి మున్సిపాలిటీలోని 18వ వార్డు ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందిస్తున్నామని పులిశాంతి వివరించారు. ప్రజలు ఆరోగ్యకరమైన పరిసరాల్లో ఆహ్లాదకరంగా గడపాలని అన్నదే జగనన్న స్వచ్ఛ సంకల్పమని వివరించారు. కనిగిరి ప్రజలు క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ -క్లీన్ కనిగిరి దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి వైస్ చైర్మన్ పులి శాంతి గారికి జిల్లా ఇంచార్జి మంత్రి మేరుగ నాగార్జున , కలెక్టర్ దినేష్ కుమార్ ప్రశంసా పత్రం అందించి



అభినందించారు.మరియు కనిగిరి మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు గారిని అభినందిచినారు ,ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, శానిటరీ సెక్రెటరీ లోకేష్ మరియు నాగలక్ష్మి పాల్గొన్నారు.

## చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**శుభ తెలంగాణ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపధ్యక్షులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు జెండాను ఆవిష్కరించడం జరిగింది అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాం. స్వాతంత్ర్య ఉద్యమం కోసం త్యాగాలు చేసిన యోధుల సేవలను గుర్తుచేసుకుందాం. ఎందరో మహానుభావుల పోరాటం త్యాగ ఫలితమే దేశ స్వాతంత్ర్యం. జాతిపిత మహాత్మాగాంధీ వంటి స్వాతంత్ర్య సమరయోధులు పోరాటం చేసి 200 సంవత్సరాల పరాయి పాలన నుంచి విముక్తి కల్పించారు. సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మరియు మండల పట్టణ గ్రామవార్డు లలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మండలం ఎండు గుంపాలెం గ్రామంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో

● పాల్గొన్నారు మాజీ సర్పంచ్ గట్టినేని రమేష్ నందిగం శ్రీనివాసరావు పలువురు పాల్గొన్నారు



**శుభ తెలంగాణ :**నాదెండ్ల మండలం ఎండుగుంపాలెం గ్రామంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వించారు,గ్రామ పంచాయతీ,%ఓజూ% ఉన్నత పాటశాలల్లో నిర్వహించిన కార్యమాలకి ముఖ్య అతిథిగా గ్రామ మాజీ సర్పంచ్,గ్రామ విద్యాభివృద్ధి సంఘ అధ్యక్షులు నందిగం శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు.ఎందరో త్యాగధనులు పోరాటాలు చేసి సంపాదించిన సంపద ఈ రోజు మనం అనుభవిస్తున్నాం అని అటువంటి స్వాతంత్ర్య ఫలాలు అందరికీ సక్రమంగా అందాలంటే ప్రతిఒక్కరూ విద్యావంతులు గా ఉంటేనే భవిష్యత్తులో అది సాధ్యముతుందని అందుకే ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థులుగా ఉండాలన్నారు. కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ గోరంట్ల కోటేశ్వరరావు, కార్యదర్శి ప్రశాంతి,మాజీ సర్పంచ్ గట్టినేని రమేష్,వార్డు సభ్యులు నందిగం రామారావు, %గ్గా% ఉన్నత పాటశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ మునాఫ్, ఉపాద్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు,గ్రామ పెద్దలు నందిగం సాంబయ్య,మస్తాన్ స్వామి, సూరే బుచ్చయ్య మాస్టారు,నందిగం శివనాగబాబు,గరికపాటి కోటివీరయ్య,పర్వతనేని బ్రమ్మయ్య, గోపహరిబాబు,మల్లాది రుద్రయ్య , చప్పిడి అమరేశ్వర రావు,కందుల అంకమ్మ,గట్టినేని రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా పాటశాలలో మొక్కలు నాటారు.

## జాతీయ జెండానే మన దేశ ఎజెండా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచెర్ల రామకోటేశ్వరరావు




**శుభ తెలంగాణ :**మన దేశ ఎజెండాను ప్రతిబింబించే విధంగా జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య మన తెలుగువాడు కావటం మనందరం అదృష్టంగా భావించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచర్ల రామకోటేశ్వరరావు అన్నారు చిలకలూరిపేట కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన జాతీయ జెండాను రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శులు గోవింద్ శంకర్ శ్రీనివాస్, ఉప్పుటూరు అనిల్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొండితోక ప్రసన్నలతో కలిసి రామకోటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరావు మాట్లాడుతూ మన జాతీయ జెండాలోని మూడు రంగులు మన దేశంలో ప్రధాన మతాలైన హిందూమతానికి కాషాయం క్రైస్తవ మతానికి తెలుపు, ఇస్లాం మతాన్ని ప్రతిబింబించే విధంగా ఆకుపచ్చ రంగులను జాతీయ జెండాలో మిళితం చేసి దేశ ఐక్యతకు ప్రతీకను చేశారని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి గోవిందు శంకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర సాధనలో కానీ దేశాభివృద్ధిలో కానీ అన్నిర్వచనీయమైన పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. పిసిసి కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజలు స్వేచ్ఛాయుత జీవనం గడప గలిగే పరిస్థితులు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న మాట్లాడుతూ కాంగ్రెస్ దేశాభివృద్ధికి బాటలు వేస్తే నేటి కాంగ్రెస్సేతర పార్టీలు దేశాన్ని మతాల పేరుతో కులాల పేరుతో సంస్కృతుల పేరుతో విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయని అన్నారు. దేశాన్ని ఐక్యంగా నడిపించగలిగే శక్తి కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ గారికే ఉందని అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే శాంతి కాముక దేశంగా కాంగ్రెస్ పార్టీ తీర్చిదిద్ది ప్రపంచంలోని రెండు కూటములకు అతీతంగా అలీనోద్యమ స్ఫూర్తిని రగిలించి ప్రపంచంలోని పేద దేశాలకు నాయకత్వం వహించే దిశగా కాంగ్రెస్ పార్టీ దేశాన్ని తీర్చిదిద్దింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన ప్రతిభతో దేశాన్ని అన్నపూర్ణమ్మ తల్లిగా తీర్చిదిద్దితే నేటి భారతీయ జనతా పార్టీ పాలకులు ఆకాశాన్నంటే ధరలతో పేద ప్రజలు పూట గడవక పస్తులు ఉండే స్థితికి దిగ జార్చారని ఆవేదనతో అన్నారు. దేశంలో అరాచక పాలన పోవాలి ప్రజాపాలన రావాలి అంటే మరొక్కసారి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తొలుత జాతిపిత మహాత్మాగాంధీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తొలి భారత ప్రధాని నవభారత నిర్మాత పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శులు గోవిందు శంకర శ్రీనివాస్ ఉప్పుటూరి అనిల్ కుమార్ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచెర్ల రామకోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చేరెడ్డి శ్రీరామ రెడ్డి చిలకలూరిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దాలి శ్రీనివాసరావు జిల్లా కాంగ్రెస్ సంచార జాతుల విభాగం అధ్యక్షుడు నటరాజ్ వెంకటేష్ తేవర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దుమాల ప్రసన్నాంజనేయులు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నస్రుద్దీన్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ కరిమూన్ పట్టణ ఎన్. ఎస్. యు. ఐ. అధ్యక్షుడు షేక్ బాషా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నపరెడ్డి ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ నాదెండ్ల మండల కాంగ్రెస్ నాయకులు ఈదర అమర్నాథ్ దార్ల రాజు షేక్ బాజీ షేక్ దాదుసాహెబ్, జి మోహన్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు జొన్నల రాజశేఖర్ రెడ్డి, దావల మరియదాసు షేక్ సునీల్ బాబు కుమ్మర శ్రీహరి మర్రి భాస్కరరావు సిరమా కళ్యాణ్ బోయిడి అంకరాజు జిల్లి బోయిన అమర లింగేశ్వరరావు షేక్ ఉమర్ అలి కాటూరి కోటేశ్వరరావు
కేతావత్ సాంబశివ నాయక్ షేక్ మహమ్మద్ రఫీ షేక్ బాజీ శ్రీనివాస రావు యస్ పెద్దన్న మద్ది నగర్ మహమ్మద్ రఫీ హనుమంతరావు రాష్ట్ర స్థాయి రంగస్థల కళాకారులు ఆర్.వి. సుబ్బారావు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**శుభ తెలంగాణ :** 77వ భారత స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బేస్తవారిపేట ఎంపీడీవో కార్యాలయం లో మంగళవారం ఎంపీపీ ఓసూర రెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేయటం జరిగినది.ఈ సందర్భంగా ఎంపిపి ఓసురా రెడ్డి మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితమే మన ఈ స్వతంత్ర భారతదేశం అన్నారు.మన భవిష్యత్తు కోసం మాతృభూమి బానిస సంకెళ్లు తెంచుకునేందుకు తమ జీవితాలను ప్రాణాలను తృణప్రయంగా త్యాగం చేసిన సమరయోధులకు సెల్యూట్ చేస్తూ వారి బాటలు మనం అందరం నడవాలన్నారు.అలానే బేస్తవారిపేట మండల ప్రజలకు మరియు దేశ ప్రజలందరికీ 77వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో జడ్పిటిసి రాజయ్య. ఎంపీడీవో సాంబశివరావు స్థానిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## జాతీయ పథకాన్ని ఎగరవేసిన రాష్ట్ర బిజెపి కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు తొండపు హరినాథ్ బాబుపలువురు పాల్గొన్నారు



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట భారతీయ జనతా పార్టీ ఆఫీస్ నందు ఆగస్టు 15 జండా వందన సందర్భంగా ముఖ్య అతిథులుగా పెద్దలు సీనియర్ రాజకీయ నాయకులు పట్టణ ప్రముఖులు అయిన తొండపు హరినాథ్ బాబు రాష్ట్ర %శీ%బిసి ప్రోగ్రాం కన్వీనర్ అన్న%శీ% శ్రీనివాసరావు మరియు బిసి నాయకులు ఊటికొండ నాగేశ్వరరావు రూరల్ మండలం మైనార్టీ మోర్చా అధ్యక్షులు పోతవరం సుభాని గారు రూరల్ మండలం బీసీ నాయకులు నందం రామారావు గారు లీలా కృష్ణ యూత్ వరుణ్ అడుసుమల్లి దినేష్ మరియు ఆఫీస్ సెక్రటరీ గుమ్మ బాలకృష్ణ క్రియాశీల సభ్యులు సాల్మన్ ఓబీసీ పట్టణ కార్యదర్శి జే రాయుడు మరియు ముఖ్యులు పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జనసేన పార్టీ నాదెండ్ల మనోహర్ ఆ పార్టీ నాయకులు పెంటాల బాలాజీ కలవటం జరిగింది



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట నియోజకవర్గం కి చెందిన జనసేన పార్టీ %అతీఅ% కార్యకర్త కనదం విజయ్ కుమార్ సొంతగా జనసేన పార్టీ కోసరం గీతాన్ని రచించి రూపకల్పన చేశారు, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ రోజు మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతులమీదుగా పాట రిలీజ్ చేసి పార్టీ కి అంకితం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో చిలకలూరిపేట నియోజకవర్గం నాయకులు పెంటేల బాలాజి , గూడూరు చంద్రశేఖర్, ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి %శ్రీఎ% నాయుడు, అరుణ్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమక్షంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా కంభం పట్టణంలోని స్థానిక గాయత్రి నవోదయ కోచింగ్ సెంటర్ నందు కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమక్షంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గాయత్రి నవోదయ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ ఒంగోలు అల్లురయ్య ఆధ్వర్యంలో విలేఖరులు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా ఎన్.డి. సూర్య దినపత్రిక విలేఖరి ఒంగోలు అల్లురయ్య మాట్లాడుతూ భారతీయులందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలానే గాయత్రి నవోదయ కోచింగ్ సెంటర్ విద్యార్థినీ విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపి భవిష్యత్ లో ఉన్నత స్థానానికి వెళ్లాలని పిల్లలను ఆశీర్వదించారు. అనంతరం మెట్రో న్యూస్ విలేఖరి రామచంద్ర మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలం, మరెందరో అసువులు బాసిన వారందరి జ్ఞాపకంగా సంతోషంగా పండుగలా ఈ వేడుకలను నిర్వహించుకోవటం మన అదృష్టం అని అన్నారు. ఐ.ఎన్.ఐ. తెలుగు న్యూస్ విలేఖరి, బహుజన పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు దాసరి యోబు మాట్లాడుతూ మనందరికీ ఈ స్వేచ్ఛ వాయువులు ఇచ్చిన స్వాతంత్ర సమరయోధుల అందరికీ శిరస్సు వంచి ప్రతి భారతీయుడు వందనం చెయ్యాలని సూచించారు. అలానే ఉదయ అక్షరం దినపత్రిక విలేఖరి బల్లారపు సుబ్రమణ్యం మాట్లాడుతూ మాతృభూమిని దాస్య శృంఖలాల నుండి విడిపించడానికి తమ ధన, మాన, ప్రాణాల్ని సైతం లెక్క చేయనీ మరెందరో స్వాతంత్ర్య సమరయోధులు స్మరించుకోవాలన్నారు.ఉదయ్ న్యూస్ విలేఖరి ప్రసాద్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యానికి కట్టబెట్టిన మహానుభావుల బాటలో నడుద్దాం, ఈ దేశాన్ని ప్రగతి బాటలో, అభివృద్ధి దిశలో నడుపుకుందామని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లను పంచారు. ఈ కార్యక్రమం కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏబిఎం ప్రైమరీ స్కూల్ లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**శుభ తెలంగాణ :** ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం స్థానిక ఏబిఎం ప్రైమరీ స్కూల్ లో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చల్లగాలి జోబ్ పౌల్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు.అనంతరం చల్లగాలి జోబ్ పౌల్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ప్రాణ త్యాగ ఫలితమే మన ఈ స్వాతంత్ర భారత దేశం అన్నారు.మీరు పెద్ద పెద్ద చదువులు చదివి దేశానికి గ్రామానికి తల్లితండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాధ రమణ ఉపాధ్యాయులు అబ్రహం కుకింగ్ ఏజెంట్ విద్యా కమిటీ చైర్ పర్సన్ చల్లగాలి సుజాత వైస్ చైర్ పర్సన్ బుద్ధుల పెద్ద బాబు పాల్గొన్నారు.

## గద్దర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు

**శుభ తెలంగాణ :**ఇటీవలె స్వర్గస్థులైన ప్రజా గాయకుడు గద్దర్ గారి కుటుంబ సభ్యులను హైదరాబాదులోని వారి నివాసంలో పరామర్శించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడులి



శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
16 ఆగస్టు 2023
www.subhatelangana.in


## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన

- నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు




**శుభ తెలంగాణ :**నాదెండ్ల మండలం కనపర్రు గ్రామ శివారు మైనంపాడులో గల నైస్ పాఠశాలలో 76 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీ లావు శ్రీ కృష్ణదేవరాయలు ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల నిర్వాహకులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు దుశ్శాలువాతో సత్కరించారు కృష్ణ దేవరాయలు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్యం కొరకు దేశ ప్రజలు నాయకులు చేసిన త్యాగాలను పోరాటాలను విద్యార్థులకు వివరించారు ఎన్ని ఆస్థులు ఉన్నా విద్య మాత్రమే మనిషి ఎదుగుదలకు దోహదపడుతుందని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చి పెడుతుందని అన్నారు నైస్ పాఠశాలకు ఆయన కుటుంబానికి ప్రత్యేకించి ఆయన సోదరి రుద్రమ దేవికి ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తోడ్పాటును తమ వంతు సాయం చేస్తామని హామీ ఇచ్చారు పాఠశాల లైబ్రరీకి నూతన పుస్తకాలను ఆయన బహుకరించారు పాఠశాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న పూర్ణచంద్ర రావు ను సిబ్బందిని ఆయన ప్రశంసించారు. కార్యక్రమం అనంతరం లైబ్రరీని సందర్శించి అక్కడ ఉన్న పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు పి. పూర్ణచంద్రరావు సుబ్బారావు అధ్యాపక సిబ్బంది పాల్గొనగా ఎంపీ వెంట గణపవరం మాజీ సర్పంచి వైకాపా నాయకులు వలేటి హిమవంతరావు సాతులూరు గ్రామ నాయకులు స్థానిక నాయకులు ఉన్నారు.

## త్యాగ ధనుల కృషి ఫలితమే స్వాతంత్రం

- దేశ అభివృద్ధికి పునరఅంకితమవుదాం
- చిలకలూరిపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**శుభ తెలంగాణ :**ఎందరో జాతీయ నేతలు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన కృషి ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజా రమేష్ అన్నారు. భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అలాగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తోట రాజ రమేష్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా భారతీయులంతా చేసుకొనే ఏకైక జెండా పండుగ ఆగస్టు 15 అని అన్నారు. నాడు బలిదానాలు చేసిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ వారికి మా నమస్సుమాంజలి సమర్పిస్తున్నామని అన్నారు భారతదేశ స్వాతంత్రానికి అలుపెరగని పోరాటం చేసిన ఎంతోమంది జాతీయ నేతల ఆశయాలని పునికి పుచ్చుకున్న జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి బాటలో పయనించి దేశ అభివృద్ధికి పునరంకితం అవుదామని అని అన్నారు ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని చిలకలూరిపేట మండల అధ్యక్షులు మటన్ ఖాదర్బాషా గల్లా వెంకట్రావు చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హాసన్ స్టీల్ అంజి లీల కిషోర్ సూర్య వెంకటస్వామి ముద్దా యోబు మల్లా కోటి పాపన హనుమంతరావు అచ్చుకోల శేషు రామారావు గగ్గయ్య శ్రీనివాసరావు పసుపులేటి సాయి వెంకటేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎండియు ఆపరేటర్ డీలర్ ప్రజలను మోసం చేయుట



**శుభ తెలంగాణ :**స్వాతంత్ర్య దినోత్సవం సాక్షిగా ప్రజలను మోసగిస్తున్న ఎండీయూ ఆపరేటర్, డీలర్. నాదెండ్ల మండలం మైనంపాడు లో ఎండీయూ ఆపరేటర్ మోసం. ఎలక్ట్రానిక్ కాటాలో గోతం తూకం వేసి, రేకు డబ్బాతో కొలిచి బియ్యం పంపిణీ. పది కిలోలకు 1.5కిలోలు కోతపెట్టి మోసగిస్తున్న ఆపరేటర్, డీలర్. ఇంటింటికీ తిరగకుండా ఒకే చోట వాహనం నిలిపి సరుకులు పంపిణీ. మోసం పై ప్రశ్నించిన కార్డుదారులపై ఆపరేటర్ దౌర్జన్యం. ఫిర్యాదు చేసిన స్పందించని అధికారులు.



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు

# జాతీయ జెండా ఎగరేయాలంటే అర్ధ చెల్లించాల్సిన దుస్థితి తీసుకువచ్చిన బిజెపి



**శుభ తెలంగాణ :**కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మతోన్మాద ప్రభుత్వం ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగరేయాలంటే 10 లక్షల నగదు చెల్లించి జాతీయ జెండా ఆవిష్కరించాల్సిన నీచ పరిస్థితికి తీసుకువచ్చిన ఘన చరిత్ర బిజెపి పార్టీకి ప్రభుత్వానికి చెల్లుతుందని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి బడుగు వెంకటేశ్వర్లు విమర్శించారు 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాంగంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ బిజెపి పార్టీ దాని అనుబంధ సంఘాలు ఆర్ఎస్ఎస్ జాతీయ జెండాను ఆమోదించలేదని భారత రాజ్యాంగాన్ని అంగీకరించలేదని మనుధర్మ శాస్త్రాన్ని మాత్రమే నాటి నుండి నేటికీ అమలుపరుస్తూ ఏమాత్రం దేశభక్తి లేనివారు ఈరోజు దేశభక్తి గురించి మాట్లాడుతున్నారని తెలిపారు ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు ఇచ్చిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు దేశంలో పౌరునికి కనీస ప్రాథమిక హక్కులు అమలు జరగటం లేదని మతోన్మాత పాలనలో పట్టపగలు నడిరోడ్డుపై భారతనారీమణుల నగ్నంగా ఊరేగిస్తూ అత్యాచారాలు చేస్తూ హత్యలు చేస్తూ భరత జాతిని అవమానిస్తున్న బిజెపి దేశభక్తి గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు గుజరాత్ మోడల్ ను అప్డేట్ చేసి మణిపూర్ లో అమలు చేశారని అది ఈరోజు హర్యానాకు విస్తరించిందని దేశంలో మతోన్మాద ప్రమాదం రోజురోజుకు పెరిగిపోతుందని ఈ ప్రమాదాన్ని నిలువరించడం కోసం గుండెలే నిండా దేశభక్తిని నింపుకున్నా యువతి యువకులు ఎదురొడ్డి నిలిచి పోరాటాలు చేయాలని భగత్ సింగ్ సుక్కు దేవుడు రాజగురు అల్లూరి సీతారామరాజు సుందరయ్య లాంటి దేశభక్తిని ప్రదర్శించాల్సిన అవశ్యకత ఆసన్నమైనదన్నారు ముస్లిం మైనార్టీలకు దళితులకు క్రిస్టియన్లకు ఈ దేశంలో పుట్టినటువంటి పేదలకు ప్రమాదం పొంచి ఉందని ఈ ప్రమాదం బిజెపి మతోన్మాదం ద్వారా వస్తుందని వివరించారు ఒకపక్క కార్పొరేట్ వ్యవస్థను పెంచి పోషిస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ చివరికి ఎర్రకోటను సైతం ప్రైవేటు వారికి అప్పజెప్పినటువంటి హీన చరిత్ర బిజెపిని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం తానే అంటే రాష్ట్రం తందానా అంటూ వంత పలకడం వెనుక దాగి ఉన్నటువంటి నగ్న సత్యాన్ని ప్రజలు గమనించాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సూర్రెడ్డి రమణారెడ్డి సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెలుగొండయ్య రాములు కెవిపిఎస్ నాయకుడు కత్తి ఏవో గ్రామీణ వైద్య సంఘం నాయకులు ఉంద్రా వినయ్ ఉపాధి కూలీల సంఘం నాయకులు కత్తి మత్తయ్య తో పాటు గూడూరు కొండయ్య నాగులూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాన కార్యాలయం వద్ద ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుక



**శుభ తెలంగాణ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ నాయకులు సాన రమణారెడ్డి కనిగిరి నియోజకవర్గం కార్యాలయంలోని ఆయన క్యాంపు కార్యాలయం ఆవరణలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా వైసీపీ నేత సాన రమణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించరు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం నేటి భారత స్వాతంత్రము అని అన్నారు ఈ స్వాతంత్ర జనాన్ని పురస్కరించుకొని కనిగిరి నియోజకవర్గం పరిధి లోని పేద మహిళలకు ధనవంతుగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు అదేవిధంగా ప్రతి ఒక్కరూ సేవాభావం సమాజంలో సమానత్వం పాటిస్తూ స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టిన సమరయోధుల ఆశయాల కోసం ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమం అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో కార్యక్రమానికి పాల్గొన్న మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ రమేష్ బాబు, ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, గుండ్ల తోటి బ్రహ్మయ్య, నాయబ, మోహన్ రెడ్డి, కొండారెడ్డి, వంశి ,శ్రీనివాసన్ రెడ్డి, రోశయ్య, రవి, ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పుల్కల్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**శుభ తెలంగాణ :** పుల్కల్ మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో ఎంపిపి చైతన్య విజయభాస్కర్ రెడ్డి చేతులమీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో అమరులైన మహనీయులను గుర్తుచేసుకుని వారి బలిదానాలు మరువలేనివి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ రాజయ్య, ఎంపిడిఓ జయలక్ష్మి ,డిప్యూటీ ఎంఅర్ఓ కిరణ్ కుమార్ ,వివిధ శాఖ అధికారులు,అయా గ్రామాల ఎంపిటిసిలు పాల్గొన్నారు

## నూతన కలెక్టరేట్లోని ఫర్నిచర్ పరిశీలించిన



సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు

**శుభ తెలంగాణ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్లో కొత్త ఫర్నిచర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మంగళవారం సాయంత్రం కుడ కడ రోడ్డు లోని సమీకృత కలెక్టరేట్ సముదాయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. నూతన కలెక్టరేట్లోని అన్ని శాఖలకు కేటాయించిన ఫర్నిచర్ను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు అలాగే అన్ని వీడియో కాన్ఫరెన్స్ హాల్స్ లలో ఏర్పాటుచేసిన ఎల్ఈడి స్క్రీన్స్ ని పరిశీలించి అమర్చిన సౌండ్ సిస్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమీకృత కలెక్టరేట్ సముదాయాన్ని ఈనెల 17 కల్లా సుందరంగా తీర్చిదిద్దాలని అన్ని అంతస్తుల పనులు పూర్తి చేయాలని కలెక్టరేట్ ఆవరణలో మొక్కలను సుందరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. రెండు రోజులలో అన్ని పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఈఈ ఆర్ అండ్ బి యాకుబ్ జిల్లా ఆర్టికల్చరల్ అధికారి శ్రీధర్. ఆర్ అండ్ బి డిఈ పవన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పతకం అవార్డు అందుకున్న కంభం ప్రభుత్వ గైనకాలజిస్ట్



**శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా కంభం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న ప్రముఖ సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (గైనకాలజిస్ట్) డాక్టర్ పద్మావతి బాయ్ దేశావత్ అరుదైన సేవా పతకం అందుకున్నారు. ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సేవా పతకం ను డాక్టర్ పద్మావతి బాయ్ దేశావత్ అందుకున్నారు. మంత్రి మేరుగ నాగార్జున, కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పి మలిక గార్గ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జిల్లా లోనే ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ప్రస్తుతం కంభం మండలం మాత్రమే కాకుండా, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల నుండి గర్భిణీ స్త్రీలు ప్రైవేటు హాస్పిటల్ లను వదిలేసి కంభం ప్రభుత్వ వైద్యశాలకు వస్తున్న పేషంట్లు పోటెత్తుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. ఆమె వచ్చిన తరువాత ఎన్నో సాధారణ కాన్పులు, అసాధారణ కాన్పులను సైతం చేస్తూ ఆమె ఇక్కడి మూడు మండలాల్లో ఎంతో సేవ చేస్తున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్నందుకు పలువురు ఆమెను అభినందించారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ..



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మంగళవారం నాడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లోక శ్రీనివాస్ ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో త్యాగమూర్తులు పోరాడి ప్రాణాల సైతం లెక్కచేయకుండా జైల జీవితాలు అనుభవించి స్వాతంత్రాన్ని మనకు ఈ రోజున తెచ్చి పెట్టడం జరిగిందని వారు మహాత్మా గాంధీజీ సుభాష్ చంద్రబోస్ వల్లభాయ్ పటేల్ జవహర్లాల్ నెహ్రూ ఝాన్సీ లక్ష్మీబాయి వంటి నాయకులు ఎందరో పోరాడి స్వాతంత్రాన్ని సంపాదించారు. ఈ రోజున మనం స్వతంత్రంగా బ్రతకడానికి ఉండడానికి వాళ్ల యొక్క ఫలితమే అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ,కార్యదర్శి హంజధ్, సహాయ కార్యదర్శి సాయి బాబా, క్యాషియర్ హన్ను, ముఖ్య సలహాదారులు భూమయ్య, వడ్ల రవి, గైని బాలరాజ్ ,మరియు సభ్యులు మహబూబ్, అంజి ,మునీర్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలి: సిపిఐ పార్టీ డిమాండ్



**శుభ తెలంగాణ :**స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ ఏడున్నర దశాబ్ది కాలంలో ఎంతో అభివృద్ధి చెందిందని ఎంతో గొప్పలు చెప్తున్నా పాలకులు.ఇంకా గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల సౌకర్యం లేని ప్రాంతాలు చాలానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రగతిలో ప్రజాభాగ్యసామ్యం కావాలని అన్నారు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా అయినా పేదల జీవితాల్లో వెలుగులు నిండలేదని కనీసం కూడు గూడు వసతులు లేకుండా ఎంతో మంది పేదలు ఇంకా 80% పేదరికంలో మగ్గిపోతున్నారని పేద వర్గాలకు అందని, ప్రభుత్వ పథకాలు ప్రకటన వరకే పరిమితం అయ్యాయి అధికారం పబ్బం కట్టుకున్న అధికారికా నాయకులు, కనీసం పేదలకు వారి పిల్లలకు కూడు గూడు విద్య వైద్యం కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు ఈ ఎదురుచూసిన రోజులు పోవాలంటే పటిష్టమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రతి పేద వారందరికీ అందాల్సిన పథకాలు అందరికీ లబ్ధి చేకూరాలని అప్పుడే దేశ ప్రగతి అభివృద్ధిపథంలోం ఉంటుందని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గృహలక్ష్మి పథకం వరంగా ఉండబోతుందని చెప్పిన గృహలక్ష్మి పథకంలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా చూడాలని, ఇంకా ఎంతోమంది అర్హులై ఉండి సమయం లేక దరఖాస్తులు ఇవ్వలేక పోయారు ఇప్పటికైనా వారికి సమయం కేటాయించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నది.

సిపిఐ మండల నాయకులు బోడిగే సుదర్శన్, పట్టణ సహాయ కార్యదర్శి మచ్చ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో ఆట్టహాసంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి అడ్డగూడూరు మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పలు ప్రభుత్వ మరియు పార్టి కార్యాలయాలలో ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కోమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, సింగిల్విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్,సర్పంచ్ బాలె%శీ%ల త్రివేణి దుర్గయ్య మాజీ ఎంపిటిసి పూలపల్లి జనార్దన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు వడకాల రణదీర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి. బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, మండల ప్రజా పరిషత్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ శేషగిరిరావు, సందర్భంగా అడ్డగూడూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ జెండా ఆవిష్కరించారు, అడ్డగూడూరు మండల పరిధిలో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు అన్ని గ్రామాల ప్రజలు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

## అండర్ రైల్వే బ్రిడ్జి12 గేటు నెంబర్ దగ్గర నీళ్లు నిలవడంతో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు

- సమస్యను పరిష్కరించాలని రైల్వే అధికారులకు వినతి




**శుభ తెలంగాణ** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో ఉన్న అండర్ రైల్వే బ్రిడ్జి 12 గేటు నెంబర్ దగ్గర గత ఎనిమిది సంవత్సరాల నుండి నీళ్లు నిలవడం గ్రామ ప్రజలు రైతులు అనేక ఇబ్బందులకు గురి,అవుతున్నారు,ఇప్పటికీ మూడుసార్లు రైల్వే అధికారులకు కంప్లీట్ ఇచ్చిన, అధికారులు పట్టించుకోవడం లేదు అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తూ అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు,మహిళలు రైతులు పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తక్షణమే రైల్వే అధికారులు స్పందించి చర్యలు తీసుకోగలరని ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయగలరని కోరుతున్నారు,ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి,సోలిపురం ఉపేందర్ రెడ్డి ఎక్స్ జెడ్పిటిసి కుసాంగి రాములు బోయపల్లి శ్రీనివాస్ రెడ్డి యాదిరెడ్డి సోమిరెడ్డి పల్సం రాజు కుసాంగి స్వామి గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.

# మహనీయుల త్యాగ ఫలం స్వాతంత్ర భారతం.. ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**శుభ తెలంగాణ** :భూ పోరాట కేంద్రం పాపాయిగూడలో గుడిసె వాసుల సమక్షంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జాతీయ జెండాను సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజ్ రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... భారతదేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనాడు ఎందరో మహానుభావులు పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఎందరో అమరవీరుల త్యాగాల పోరాట ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర ఫలాలు దేశం నలువైపులకు చేరాలని అన్నారు. మన దేశంలో ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే ఆనాటి స్వాతంత్రం సమరయోధుల త్యాగాల ఫలితమే,దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన పోరాట యోధులను ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, వేణు, నర్సింహా, ప్రసాద్, పుల్లయ్య, నిరంజన్, ఆర్ఎన్ఆర్ ఫేస్ – 3 గుడిసె వాసులు తదితరులు హాజరయ్యారు.

## టేక్మాల్ మండల పరిధిలో జాతీయ జెండాకు అవమానం




**శుభ తెలంగాణ** :మెదక్ జిల్లా టేక్మాల్ మండలం పరిధిలోని వేల్పుగొండ గ్రామపంచాయతీ కార్యాలయం లో జాతీయ జెండాకు అవమానం స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి చోటు చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా టేక్మాల్ మండలం పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జాతీయ పతాకన్ని గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం సభ్యులు ఆవిష్కరణలో పాల్గొన్నారు జాతీయ పతాకం ఆవిష్కరణ చేసే సమయంలో గ్రామపంచాయతీ వద్ద స్థానిక సర్పంచ్ బోయిన నారాయణ కొబ్బరికాయ కొట్టి జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తున్న సందర్భంలో జాతీయ జెండా ఎగురవేసే సమయంలో తాడు తెగి జెండా సైతం కింద పడడం జరిగింది అది గమనించిన గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు జాతీయ జెండాకు అవమానం జరిగిందని ఇంతటి నిర్లక్ష్యం వహించిన సర్పంచ్ సక్రమంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయలేకపోవడం చాలా దురదృష్టకరమని వారు కొనియాడారు జెండా తాడు తెగిపోవడంతో జెండా కింద పడటం జరిగింది అక్కడున్న వారు గమనించి జెండా పైపులు దింపి జాతీయ జెండాను ఒంటి తాడుతో కట్టి జెండా ఆవిష్కరణ నిర్వహించారు పొరపాటు ఎవరిదైనా జాతీయ జెండాకు అవమానం పరచడం సరైనది కాదన్నారు.

## అంగన్వాడి స్కూల్స్ కి ఫ్యాన్లు పలకలు బహుకరణ

**తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఫ్యాన్లు బహుకరణ**




**శుభ తెలంగాణ** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడి స్కూల్ లకు తన యొక్క తల్లిదండ్రులైన పైళ్ళయాదమ్మ, రామ లక్ష్మారెడ్డి ల యొక్క కుమారుడైన పైళ్ళ బాల్ రెడ్డి మూడు అంగన్వాడి పాఠశాలలకు ఫ్యాన్లు అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు పలకలు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని గ్రామ యువత గ్రామ పెద్దలు గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనిచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకోవడంతో గ్రామంలోని పేదలకు కొన్ని ఆర్థిక సహాయాలు అందుతున్నాయని ఆయన వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారు ఎల్లయ్య ఉపసర్పంచ్ పైళ్ల రవీందర్ రెడ్డి వార్డు మెంబర్లు అంగన్వాడీ టీచర్లు ఆయాలు చిన్న పిల్లల తల్లులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతుల



**శుభ తెలంగాణ** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పులిగిల్ల పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో పలు క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కీర్తిశేషులు వాకిటి మల్లమ్మ యొక్క జ్ఞాపకార్థం బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధినేత వాకిటి రామ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యారంగంలోనే కాకుండా పలు సాంస్కృతిక కార్యక్రమాలు అదేవిధంగా క్రీడలలో రాణించి జాతీయస్థాయికి ఎదగాలని ఆయన విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన గ్రామ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి పాఠశాల తరపున శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగపలం స్వాగతంత్ర భారతం..

- కౌన్సిలర్ సామ అనూష రోహిత్ రెడ్డి..



**శుభ తెలంగాణ** :అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కాలనీ సంక్షేమ భవనం (పడమర కల్వంచ) 11వ వార్డు కౌన్సిలర్ సామ అనూష రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ జెండా అనేది కేవలం జెండా మాత్రమే కాదు. ఒక మనదేశ సార్వభౌమత్వానికి నిలువెత్తు నిదర్శనం. మనం ఎవరం అనేది మనదేశం, మనజెండా, మనకరెన్సీ చాటి చెబుతాయి. మన జెండా, మూడు రంగులు, ధర్మచక్రం.. ఇవన్నీ మనలో దేశభక్తిని తట్టిలేపుతాయి. అదే పట్టుదల, అవే త్యాగాలు.. ఈ రోజున మనం స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు అవకాశాలు దక్కినాయి. ఇప్పుడు మనం స్వాతంత్ర్యం కోసం పోరాడాల్సిన పని లేదు. కానీ.. మన ముందు పెద్ద బాధ్యతే ఉంది. ఆనాటి స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న భారత్ని మనం నిర్మించాలి. ఈ మన ప్రయాణం సుదీర్ఘమైనది. 76 ఏళ్లుగా ఇది కొనసాగుతోంది. తరతరాలుగా ఈ బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు మన వంతు వచ్చింది.ఈ సందర్భంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జెండాను ఆవిష్కరించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ (కల్వంచ) చైర్మన్ సామ నర్సింహారెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ సామ దీపిక సునిల్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా వెలిమినేటి సురేష్



**శుభ తెలంగాణ :** వలిగొండ మండలంలోని అరూరు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ నీ భువనగిరి నియోజకవర్గ ఎలక్షన్ ఇన్చార్జిగా నియమించడం జరిగింది. ఇట్టి నియామకాన్ని అఖిల భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బివి శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి గారు రాష్ట్ర ఇంచార్జ్ సురభి గారు పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎలిమినేటి సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అదేవిధంగా ఎన్నికల సమయంలో పార్టీ యొక్క విధివిధానాలను వ్యూహకర్తగా రచించడంలో తన వంతు కృషిని చేస్తానని ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కారు గుద్దుకొని తీవ్రగాయాలపాయలైన విద్యార్థి.



**శుభ తెలంగాణ** :ఇంట్లో నుండి జాతీయ రహదారి దాటుతుండగా కారు గుద్దుకొని విద్యార్థి గాయాల పాలయ్యింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చింతల నరసయ్య హేమలత దంపతుల కుమార్తె నందిని ఇంట్లో నుంచి బయటికి వచ్చిన ఆమె రోడ్డుకు అవతలి వైపు జాతీయ రహదారి దాటుతుండగా భద్రాద్రి కొత్తగూడెం బయలుదేరి నర్సంపేట మీదుగా మహబూబాబాద్ వైపు వెళుతున్న కారు ఒకసారి గా ఆమెను ఢీకొట్టి, ఆమె రెండు కాళ్లపై కారు చక్రాలు వెళ్లడంతో తీవ్రంగా గాయాలపాలైంది. వెంటనే మహబూబాబాద్ ఆసుపత్రికి తీసుకువెళ్లడంతో అక్కడి డాక్టర్లు పరిస్థితి విషమించడంతో వెంటనే హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ కు తరలించారని పాప పరిస్థితి తీవ్రంగా ఉందని, గ్రామస్తులు తెలియజేయడంతో ఈ ప్రమాదానికి కారణంమైన కారు ను స్వాధీనం చేసుకోవడం పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగిందని గ్రామస్తులు తెలియజేశారు.

## వడ్డెర సంఘం మండల అధ్యక్షులుగా సురేష్

**శుభ తెలంగాణ :** వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు అలకుంట్ల ఉపేందర్ సమక్షంలో మద్దిరాల మండలం కమిటీని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది మద్దిరాల మండల అధ్యక్షులుగా కొనతం సురేష్ అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మా ఎన్నిక కు సహకరించిన కులస్తులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంఘానికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తాననిఅన్నారు.గిరిశెట్టి సురేష్ మండల ఉపాధ్యక్షులుగా, గిరిశెట్టి మహేష్ మండల ప్రధాన కార్యదర్శిగా, కొనతం మహేందర్ మండల కోశాధికారిగా , కుంచం వెంకటేష్ సలహాదారులుగా, సూర గణేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూర ప్రదీప్ ,కుంచం, సిద్ధార్థ మరియు కుల బంధువులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandrShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com